# పవిత్రం

షావుకారు కన్నయ్య, చీకటి కోణాల్లో, చడీ చప్పుడూ లేకుండా లక్షలార్జించాడు. లక్షలల్లా కోటివరకూ దేకింది!...... అసలు రెండేళ్ల క్రితం ఎర్రని ఏగానికి కొఱగానివాడు యీనాడు, కోటికి పడగెత్తాడంటే, అది యేనాటి ఈశ్వరకృపో యీనాటికి ఫలించింది! మొదట్లో కన్నయ్య కన్నా అతిసంపద కలవారుగూడ యీనాడు కన్నయ్య ఆస్తినిచూసి ఆశ్చర్యపోయి, కళ్లు తేలవేయడంలో యేమైనా ఆశ్చర్యం వున్నదా!...

తోటివాళ్లు ఎంత పొగిడినా, లోపల వుబ్బిపోయి, బయటకు చప్పగా "అబ్బే! నేనేపాటివాడినండీ! ఏదో మీ అందరిదయవల్ల యిలా కాలం వెళ్లమార్చుతున్నాను! చూశారూ!...పోయి నేడు వ్యాపారంలో మూడులక్షలు నష్టంవచ్చింది ...ఛా...ఛా...వ్యాపారమంతా దగాలా కనబడుతూ వుంది." అనేవాడు. అసలుసంగతి అందరికీ తెలిసినా, కన్నయ్యగుణం తెలిసినవారు కాబట్టి గప్‌చిప్‌గా వూరుకునేవారు.

అంతఆస్తిలేకపోయినా కన్నయ్య తర్వాత ఆవూళ్లో చెప్పకోతగ్గవాడు రంగయ్య. రంగయ్యగారు ఓనాడు కన్నయ్యగారిని కలుసుకున్నారు. కుశలప్రశ్న లనంతరం రంగయ్య "ఏమోయ్! బావా!... ఒకవిషయం అడుగుతాను చెప్పు! ఇంతడబ్బు సంపాదించావ్! యిన్నేళ్లలో, ఒక్కసారైనా, ఆ పరాత్పరుని తలుచుకున్నావా!...ఒకరికింత పెట్టగలిగావా!...అదీ లేదు! ...పాపమో పుణ్యమో డబ్బు సంపాదించావ్! ఆపాపం పోడానికైనా, పుణ్యం సంపాదించడానికైనా, ఏమైనా చెయ్యాలా, వద్దా, చెప్పు?" ఇంతా చెప్పి, కన్నయ్యగొంతులో వెలక్కాయ అడ్డంగానెట్టి, జవాబుకోసం ఎదురుచూస్తూ నిలబడ్డాడు రంగయ్య! రంగయ్యకు పరాత్పరుని మీద పరమభక్తి పుట్టుకు రావడం నిజంగా ఆశ్చర్యమే!

"నన్ను దెప్పి పొడుస్తున్నావ్! నీవేమాత్రం పుణ్యం సంపాదించావ్!...తీర్థయాత్రలు చేశావా! తిరునాలకెళ్లావా! గుడి కేనాడైనా పోయెరుగుదువా! ... మొన్న మా చంటాడికి వాళ్లు తెలియకుండా జ్వరంకాస్తే, ఐదు కొబ్బరికాయలు కొడ్తానని మొక్కుకున్నాను... తెలుసా!" అన్నాడు కన్నయ్య! నిజంగా అతను గుడికి వెళ్లాడో, లేదో, కొబ్బరికాయలు కొట్టించుకొని తిన్న దేవుడికే తెలియాలి!

"నేనూ అదే అనుకుంటున్నాను! ...ఏతీర్థయాత్రకైనా వెళ్తే ఎంతైనా పుణ్యం వస్తుందని రామయ్య శాస్త్రులుగారు చెప్పాడు కష్టమో, నష్టమో పుణ్యం సంపాదించితీరాలి. మనకు బోలెడు ధనం వుంది ఇహంలో యిది చాలు! పరానికి పుణ్యం తప్పకుండా కావాలి. ఏమంటావ్!...నిజమా! ... కాదా!..." అన్నాడు రంగయ్య.


ఇదివిన్న కన్నయ్యకు...నిజంగా అతనిమనసు ఏ శివునిసాన్నిధ్యంలో వున్నదో కాని...రంగయ్య చెప్పిన దాంట్లో సత్యం వున్నదనిపించింది. ఎంగిలిచేత్తో కాకినితోలితే మెతుకులు రాలిపోతాయని భయపడే ఘనుడు యాత్రచేసి వున్నధనంతో పాటు, పుణ్యంకూడ సంపాదించాలనుకున్నాడు.

"అయితే మరి ఏవూరువెడదాం తీర్థయాత్రకు?" అనడిగాడు కన్నయ్య!...

...రంగయ్య ఆశ్చర్యపోయాడు ...'ఏమిటీ! కన్నయ్య వస్తున్నాడా!'...అనుకున్నాడు మనసులో! అంటే కన్నయ్య వస్తాడని ముందే రంగయ్య వూహించాడు.

"మనం ఏపనిచేసినా ఘనంగా వుండాలి! కాశీమైనా, రామేశ్వరమైనా వెడదాం కష్టమో నష్టమో పుణ్యం సంపాదించితీరాలి." అన్నాడు రంగయ్య!

కన్నయ్యకు అన్నీ నచ్చాయిగాని, కాశీ అనగానే కాళ్లవణుకు పట్టుకుంది ఆరోజుల్లో రైళ్లులేవు కాబట్టి ... పోనీ డబ్బిచ్చేవానరేనాటుబండిమీద వెళ్దామా అంటే,, సరైనదారిలేదు కాబట్టి ... కాశీకి వెళ్లిన కాకిగూడ తిరిగి యింటికి



## శివ పార్వతులు

చిత్రకారిణి:—అమ్మనబోలు భారతి (14) (విజయవాడ)

రా లేదనే సామెత ప్రబలంగా వ్యాపించివున్నరోజులు కాబట్టి,... పరచింతతోపాటు యిహచింతకూడ కన్నయ్య ఎముకల్లో జీర్ణించుకొని పోయింది కాబట్టి భార్యాపిల్లల్ని, ఐశ్వర్యాన్ని వదిలి అంతదవ్వు వెళ్ల లేక "కాశీ ఎందుకులేవోయ్! రామేశ్వరం వెళ్దాం! త్వరగా తిరిగి రావచ్చు!'' అని తేల్చేశాడు... సరేనంటే సరేననుకున్నారు.

మర్నాడు వూరంతా ప్రాకిపోయింది కన్నయ్య రంగయ్యల రామేశ్వర పుణ్య తీర్థయాత్ర!... అంతా ఆశ్చర్యపోయారు!...కదూ మరి!!! కష్ట నష్టాలకోర్చి, ధనం ఆర్జించినవాళ్లు, దేవుడిమీద అకారణభక్తికలిగి యాత్రకు వెళ్తున్నారంటే నిజంగా ఆశ్చర్యమే!...

"అంతటి కుబేరులు! ... తీర్థయాత్రకు వెళుతున్నారు!! మనం వాళ్ల వెంట వెళదాం...తప్పకుండా మనకు పుణ్యం లభిస్తుంది! ఏజన్మలోనో ఎంతపుణ్యం చేసుకున్నారో, యిప్పుడు యింత ధనం, వైభవం సంపాదించ గలిగారు. మనం యీ జన్మలో పుణ్యం సంపాదించుకుంటే వచ్చే జన్మలోనైనా ధనవంతుల మౌతాం! అదీగాకుండా మనం చేసుకున్న పాపం కాస్తా పటాపంచలైపోతుంది'' అని ఓ ఏడుగురు పెద్దలు ఆలోచించి, కూష్మాండి కూడబలుక్కొని వెంట వస్తామని రంగయ్య కన్నయ్యలకు విన్నవించుకున్నారు. మొదట రంగయ్య తనవంటి హోదాగలవాళ్లతో, తక్కువరకం షావుకార్లు రావడం వప్పుకోలేదు కాని "వాళ్లనీ రానీవోయ్! మనకు చేదోడు వాదోడుగా వుంటారు...ఒకోచోట అడవుల్లోంచి వెళ్లాల్సి వుంటుంది...దొంగలు కూడ వుండొచ్చు'' అని కన్నయ్య చెప్పే

సరికి, రంగయ్యకు ఒప్పుకోక తప్పిందికాదు.

ఇహనేం! ... అంతా తయారయ్యింది! ... మంచి ముహూర్తం నిశ్చయించుకున్నారు ... పుష్కలంగా, ఎవరి కిష్టమొచ్చినంతడబ్బు వారు తేడానికి ఏర్పాట్లు జరిగాయి. ప్రయాణం రేపనగా...యీవాళ! ...అందరికీ ఆనాడు చెప్పలేనంత ఆరాటం పట్టుకుంది!...ఏ ఒక్కరికీ, రామేశ్వరానికి, సరైననాటుమార్గం తెలియదు. తీరా బయలుదేరింతర్వాత, రామేశ్వరానికి కాకుండా, దారితప్పి యే అవాంతరానికి గురికావలసివస్తుందో ... మళ్లా యింటిముఖం చూస్తామో, చూడమో. కాబట్టి దారులన్నీ తెలిసిన ఒకడు వుండడం యెంతైనా మంచిదనిపించిందందరికీ!

సరే వాకబుచేశారు...ఆ చుట్టుపట్ల పదామడవరకూ ఎవరూ లేరు కాని, మాదిగ వెంకడుమట్టుకు రెండుమార్లు రామేశ్వరం వెళ్ళొచ్చాడని, వాడికి అన్నిదార్లూ క్షుణ్ణంగా తెలుసునని, మన తొమ్మిదిమంది భక్తాగ్రేసరులకు తెలిసిపోయింది. తలా కొంత డబ్బు యిచ్చి, వెంకడిని వెంట తీసుకు వెళ్లడానికి తీర్మానించారు...“ఛా! ...మాదిగవాడిని వెంబడి తీసుకు వెళ్లడమేమిటి!...మహా పాపం!... పాపాలన్నీ మనకే చుట్టుకుంటాయి ...వద్దు!...వద్దు! ... వాడ్ని రానీ వద్దు!” అన్నాడేగాని, తర్వాత యిహ నెవరూ దార్లు తెలిసిన దాతలు లేరు కాబట్టి నోరు మూసుకుని వూరుకున్నాడు రంగయ్య!

సర్వ సన్నాహాలతో శకునం చూసుకొని, బ్రాహ్మడి చేత మంత్రోచ్చారణ చేయించుకుంటూ, వూరి వెలపలవరకూ పదిమందీ రామనామం జపించుకుంటూవచ్చి బ్రాహ్మడికి పరమభక్తితో రూపాయి సంభావన యిచ్చి అతగాడ్ని వెనక్కి తిరిగి పంపించివేసి, ఒక్కసారే “జై సీతారామ్” అని, దారినిపడ్డారు.

“మనం బయలుదేరిన వేళా విశేషం! ఏమీ విఘ్నాలు లేవు” అన్నాడు కన్నయ్య దార్లో!

“అహహా!...అదేంమాట!తమ వంటి, శ్రీముఖంకలవారు బయలుదేరడమేమిటి!...విఘ్నాలు రావడమేమిటి!...కల్లోమాట! ... మీకు ఎక్కడైనా జయమే!...ఎదురంటూ లేదు!” అన్నారంతా! కన్నయ్య వుబ్బి తబ్బిబ్బై, హాయిగా, గాలి లోనకు పీల్చుకొని పొట్ట రెండంగుళాలు పెంచి గర్వంగా అందరివంకా చూశాడు!

నీలాకాశము దూరాన ఏనుగుల్లా వింతగొల్పే ఆకారాలు గల పర్వతాలు, దట్టంగా అల్లుకొనివున్న చిట్టడవులూ, వాటి పైనుంచివచ్చే వింతైన పుష్పపరిమళాలు, ఆకాశాన్నంటుకునే ఎత్తైన చెట్లు, పక్షుల కిలకిలలూ, మృగాల వింత అరుపులు, చూస్తుండగానే ఎదురుగుండా ప్రాకిపోయే పాములు... వీటన్నిటినీ చూస్తూంటే పదిమందికీ ఒకోసారి హాయిగా, ... ఒకోసారి ప్రాణాలు పోయేటంత భయంగా వుండేది ... అందరికన్నా కన్నయ్యకు మరీనూ! “ఎందుకు వచ్చానా! లేనిపోంది తలకు రుద్దుకున్నాను. పెళ్ళాం ఎలా వుం పిల్లలు ఎలా వున్నారో!...అదీగాక కూడబెట్టిన ధనం కుర్రకుంకలేం ఖర్చు చేసిపోతారో నసేభయం!... కన్నయ్యకు దారిపొడుగునా మకాం చేసినచోటల్లా యిదే చింత!...పైకి మట్టుకు డాబుసరిగా రామకీర్తనలూ:...కళ్లు మూసుకొని సర్వం త్యజించిన సన్యాసిలా జపతపాలూనూ!...

కన్నయ్య భక్తి పారవశ్యతను జూచి తక్కినవాళ్లంతా ముక్కుమీద వేలేసుకునేవారు. ఎంతలో ఎంతమార్పు! ... “నిన్న మొన్నటి వరకూ నానాగడ్డితిని లక్షలార్జించాడు. కాని యిప్పుడు రామ భక్తుడైపోయాడు ... అదంతా,

తండ్రి:— (ఏడుస్తూవున్న కొడుకుతో). వెధవా! అనవసరంగా అల్లరిచేసి నాచేత రెండుదెబ్బలు తిన్నావా! అల్లరి ఎందుకు చెప్పు! యిందు, యీ బేడ పట్టుకెళ్లి ఏమైనా కొనుక్కో.

కొడుకు :— (ఇంకా ఏడుస్తూనే) ఐతే! యింకో రెండు దెబ్బలు కొట్టి ఏకంగా నాలు గణాలు యిచ్చెసెయ్యి! పక్కింటి రామంతో సినిమాకు వెడతాను.

—బి.వి.వి.ఆర్. సుబ్బారావు—సింగవరం.

ఆ కోదండపాణి కృపా విశేషం!... మనకు లభిస్తుందా!" అనుకునే వారు తక్కిన భక్తశిఖామణులు! ఇలా వాళ్ళయాత్ర తొమ్మిదిరోజులు నిర్విఘ్నంగా సాగింది! పదోనాటికి ఒక చిట్టడవి చేరుకున్నారు ... దూరంగా, చెట్లసందుల్లోంచి వూరు కనిపిస్తున్నది.

"మనం రామేశ్వరం వచ్చేసినట్లేనా! ఏమైనా అనుమానం వున్నదా!" అని అడిగాడు రంగయ్య వెంకడిని!

"చిత్తం! యింకో రెండుకోసుల్లుందండీ! వచ్చేసినాము! అడుగు దబ్బునెయ్యండి! కానొస్తున్న వూళ్లోకి చేరుకుంటాం! ... మబ్బులొస్తన్నాయ్! వర్షం వస్తాది కామాల్ను" అన్నాడు వెంకడు!

అన్నట్టుగానే మిలమిల మెరిసే నీలాకాశము నల్లటి కారుమేఘాలతో కమ్ముకుపోయింది. చిట్టడవి యీకోణంనుంచి, ఆకోణంవరకూ చిమ్మచీకటైపోయింది... గాలివాన ప్రారంభమైంది! గాలి రయ్యిమని, యీదురోమంటూ అడపా, తడపా, రెండువైపులా విసురుగా కొడ్తూ వున్నది. వర్షం కుండపోతగా కురవడం ప్రారంభించింది. కన్నయ్య రంగయ్య వగైరాలు, దిక్కుగానక, రామనామం వదిలేసి, "రక్షించేవాళ్లులేరా! ఇహ దిక్కు లేదా! గాలి గట్టిగా విసిరినా, పిడుగు పడినా, చచ్చూరుకుంటాం!" అనుకుంటూ, శక్తిబలంకొద్దీ పరుగు ప్రారంభించారు ... ఆశ్చర్యం! ... ముందు ఒకముప్పైగజాలదూరంలో ...దశరామభక్తులకు, దశరథ రాముడు దయదలచి, నిర్మించాడా అన్నట్టు ఒక గుడి కన్పించింది... ఇహనేం, అంతా అందులో చొరబడ్డారు. గుడంతా చిమ్మచీకటి... అది పగలైనా రాత్రిలా తయారైంది. ఉరుములూ, మెరుపులూ కలసి భూమ్యాకాశాల్ని దద్దరిల్లజేస్తున్నాయి...లోపల వున్నవారు, ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని, కంట్లో వత్తులు పెట్టుకొని, యీ భీభత్సం ఎప్పుడుపోతుందాఅన్నట్టు చూస్తూవున్నారు...

ఇంతలో అమాంతంగా గుడి కెదురుగావున్న ఓ పెద్దచెట్టుమీద పిడుగుపడి ... అంత పెద్ద చెట్టూ



# ★ పవిత్రులు ★

ఒక్కసారి మాడిపోయింది. పొగ మట్టుకు గాలివానలో వ్యాపించి పోయింది. గుడికి తలుపులు లేక పోవడంవల్ల యీ భయానకదృశ్యం స్పష్టంగా చూసేసరికి, అందరి గుండెల్లో ఆరాటం నిముష, నిము షానికిఎక్కువకాజొచ్చింది, ఎక్కడ గుడిమీద పిడుగు పడుతుందోనని!

"అన్నట్టు గుడిమీద పిడుగు పడితే మనగతేంగాను!...సుబ్బయ్య రెండు వేలివ్వాలి! కామయ్య ఖచ్చితంగా వడ్డీ అణా పైనలతోసహా నాలుగు వందల యాభై ఆరున్నర యివ్వాలి! నేనిక్కడున్నాను!...నే చస్తే వాళ్లు బాకీ యిస్తారో, ఎగ్గొడతారో యేమొ! ... అయ్యో నేనేంగాను! చావొచ్చింది!" ముందతనిచావు సంగతి అలా వుంచి, బాకీగురించి బాధపడుతున్నాడందులో ఓషావు కారు!



సకల దంత వ్యాధులకు
కోతిమార్కు
నల్ల పండ్లపొడి
ప్రతిచోట దొరకును.
నోగి అండ్ కో
87, చైనాబజార్‌రోడ్, మద్రాసు-1
బెజవాడ సాకిస్టులు: స్టేట్ ప్రమోటింగు కార్పరేషన్, పోస్టుబాక్సు నెం. 5 గాంధీనగరం.


"పవిత్రమైన గుడిమీద పిడుగు పడడమే!...అలా అంటే దేవుడే లేడన్నమాట!" అని సర్ది చెప్పాడు రంగయ్య!

ఎంత చెప్పినా అంతా తలో విధంగా యింటి విషయాలు వూహించుకొని బెంబేలెత్తిపోతు న్నారు. ఎటూ ఆలోచనలేక, చలికి ముణుచుకొని మూల కూర్చున్నది వెంకడొక్కడే! పైన పిడుగుల సింహగర్జనలుమట్టుకు విని ఒకో సారి అదిరిపోతున్నాడు.

మరుక్షణంలోనే పిడుగుగుడి ప్రక్కగా దూసుకుపోయి, చెట్టునవి నంతా అల్లకల్లోలంచేసి పొగలు చిమ్మించేసింది. పవిత్రమైన గుడి మీద పిడుగులు పడవని చెప్పిన రంగయ్యకే ఎందుకో ప్రాణాలు గుటగుటమన్నాయ్!

మళ్ళీ ఒక నిశ్చయానికివచ్చాడు రంగయ్య "పవిత్రమైన గుడికి అర మైలువరకూ పిడుగుపడానికి వీలు లేదు! ... కాని ఎందుకు పడిందో ఆశ్చర్యంగా వుంది...అంటే మనలో ఎవడో ఒహాఁడు అపవిత్రుడు వున్నాడన్నమాట! కాబట్టి వెంటనే అతడ్ని యిక్కడ్నుంచి బయటకు గెంటెయ్యాలి! లేకపోతే వాడి మూలంగా అంతా నాశనమైపోతాం!" న్యాయాధికారిలా తీర్పు ఇచ్చాడు రంగయ్య...

బాగుంది! ... కాని అపవిత్రుడెవరు?...పదిమందిలో 'నివ్వు అపవిత్రుడవ'ని వేలెట్టి ఎలా చూపించగలరు? ... అంతా ఒకరి మొఖాలొకరు చూసుకున్నారు.

"ఎవరు పవిత్రులో...ఎవరు అపవిత్రులో ... ఎలా చెప్పగలం!" "సాధ్యంకాదే!"అన్నాడొక షావుకారు.

నిజమే! ... పిల్లి మెడలో గంట కట్టేదెవరు?...అన్నతంతులావుంది. ...మెరుపు మెరిసింది...పదిగజా దూరాన ఒకచెట్టు కన్పించింది.

"అలాకాదు! అక్కడ చెట్టు వుంది చూశారా! ప్రతివాడూ అక్కడకువెళ్ళి దానిచుట్టూ ప్రదక్షిణంచేసి, తిరిగి సురక్షితంగా యిక్కడకు వచ్చినవాడు నిజంగా పవిత్రుడే! ... ఎందుచేతనంటే, బయట ఎవరినీ ఏమీ చెయ్యలేని పిడుగు గుళ్లోకూడ ఏమీ చేయదు" అన్నాడు రంగయ్య!

అంతా యీ తీర్పుకు అంగీకరించారు... తీర్పు చెప్పినవాడు తను గాబట్టి రంగయ్య గుండెల్లో బితుకు బితుకుమంటున్నా చెట్టువద్దకువెళ్ళి ప్రదక్షిణచేసి సురక్షితంగా తిరిగి వచ్చాడు ... ఇహ కన్నయ్య! ... ఎలానూ తను నలుగురిచేత పున్యా

ఒకరోజు పార్కులో బెంచి మీద కూర్చొని, ఏదో ఆలో చిస్తూండగా వెనుకనుంచి,ఏదో గొడుగుదెబ్బ గట్టిగా తగిలింది. వెనక్కు తిరిగిచూస్తే, ఎవరో సుందరాంగి "క్షమించండి, పొరపాటు- మా ఆయన అను కున్నాను." అంటూ వెళ్లి పోయింది—

—ఎ. సాంబశివరావు-తెనాలి.

"ఏమేవ్ !... ఈ కుంకాయ్ ఎక్కడికెళ్లాడే ?"

"ఎక్కడికెళ్లాడో ఏమో... ఎందుకండీ ?"

"నా కోటుజేబులో కొంత చిల్లరడబ్బు మాయమైందే!"

"ఏంపోయినా వాడిమీదే పెట్టారు..పోనీ నేను తీశానని మీ రెందుకు అనుకోకూడ దండీ? "

"కొంత చిల్లరడబ్బు మిగిల్చి పోతేను, వాడే ననుకున్నా."

—జి. వి. జి. కృష్ణ-(మద్రాస్)

త్నుడనిపించుకున్నాడు కాబట్టి, వెళ్ళకపోతే బాగుండదని అదీగాక రంగయ్యలాంటివాడు వెళ్ళిరాగా తను వెళ్ళలేడా!....అనుకొని,అతను గూడ వెళ్ళి వచ్చాడు! ··· తక్కిన వారుగూడ వెళ్ళి ప్రదక్షిణచేసి వచ్చారు···అంతా సురక్షితంగానే చేరుకున్నారు····ఇహఁ వెళ్ళనిదల్లా వెంకడుమట్టుకే! వాడికివేమీ పట్ట పట్టు పరుపుచుట్టలా ఓ మూల కూర్చున్నాడు పైగుడ్డ వళ్లంతా కప్పుకొని!...

"నీవంతు వచ్చింది వెళ్లరా!.... వెళ్లి ప్రదక్షిణచేసిరా!" అన్నాడు కన్నయ్య గర్వంతో ఎలానూ తను పుణ్యాత్ముడైనట్టూ ··· పిడుగుల భయం లేనట్టూనూ!

"ఏమిటి వెళ్లడం బాబూ! చలి వణికించేస్తోంది! చస్తే చస్తాన్లే! నా మానాన్న నన్నుండనియ్యండి! భయంగావుంది" అన్నాడు వెంకడు!

"···నే ముందే చెప్పాను! ····వీణ్ణి వెంట తీసుకువస్తున్నారు, ఏదో అనర్థం మూడుతుం దనుకున్నాను!




ఎండవేళ

చిత్రకారుడు:—పోట్లూరి రామారావు (15) (వినుకొండ)

అలానే అయింది! .... బయటకు తోసెయ్యండి వీణ్ణి, ఊ!".... అన్నాడు రంగయ్య!

"అలాకాదు!···ఒకవేళ నీవే అపవిత్రుడవైతే, బయటనే తప్పకుండా నాశనమైపోతావ్! కాకుంటే నీమూలాన్న మేమంతా నాశనమవ్వాలి! ··· వెళ్లి ప్రదక్షిణ చేసిరా!" అన్నాడు కన్నయ్య వెంకడితో!

# ★ పవిత్రులు ★

వీళ్లందరి వాలకం చూస్తుంటే వెంకడికి తనను ఎలానూ బయటకు గెంటడానికే ఆలోచిస్తున్నారనుకున్నాడు! ఇహాఁ జబరదస్తీ చేయకపోతే లాభం లేదనుకుని దిట్టంగా భీష్మించుకొని కూర్చున్నాడు... పైన ఆకాశం చిల్లులుపడేటట్టు పిడుగులు గర్జిస్తున్నాయ్! ... అందరికీ భయం పట్టుకుంది. పత్తేదారుల్లా పదోవాడిని (వెంకడిని) వదిలేసి, తొమ్మిదిమందీ రహస్యంగా ఏదో ఆలోచించారు ... తర్వాత వెంకడి దగ్గరకు వచ్చారు. "ఏరా చెట్టుకు ప్రదక్షిణచేసివస్తావా! లేదా!" గర్జించాడు రంగయ్య! ... మళ్లా పైన పిడుగు పెళ, పెళ మంది! ... మళ్లా వెంకడికి చెప్పిచూశారు వెళ్ళిరమ్మని! ...వీళ్లెంత చెప్పినా వెంకడు వెళ్లి రాదలచుకోలేదు ... చూస్తూ చూస్తూ వెంకడు ప్రాణంపోగొట్టుకో దలచుకోలేదు! చస్తే అందరితో పాటు చావడానికే నిశ్చయించుకున్నాడు.

మాటలతో చెప్తే వెంకడు వెళ్లేట్టు లేడని, మాదిగవాడైతే అయ్యేడు బ్రతికి బయటపడితే, తర్వాత స్నానంచేసి మైల పోగొట్టుకోవచ్చునని అందరూ కలిసి, వెంకడిని కాళ్లూ చేతులూ కలిపి పట్టుకొని తీసుకువచ్చి గుడిమెట్లమీదినుంచి క్రిందికి తోసివేశారు. వెంకడు అమాంతంగా క్రిందికి దొర్లిపోయాడు. ఎప్పుడైతే వెంకడు మాటా మంతీ లేకుండా క్రిందికి దొర్లిపోయాడో, ఒక పెద్ద పిడుగు ప్రళయకాలరుద్రుడిలా వచ్చి గుడి మీద పడిపోయింది. అంతే! ... పవిత్రమైన గుడీ...పవిత్రమైన షాహుకార్లతో సహా నేలమట్టమైపోయింది.

వెంకడు లేచి నిల్చొని చూసే సరికి...వట్టిపోగతప్ప... గుడి కన్పించకపోయేసరికి తనను అపవిత్రుడని తోసేసిన పవిత్రులు యేమయ్యారా! అని ఆశ్చర్యపోయి అలా చూస్తూవుండిపోయాడా మాదిగ వెంకడు! ★

కాంచన ద్వీపం
వెల 1-8-0
పోస్టుఖర్చులు ప్రత్యేకం.
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1

